ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 11.03.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేరళం,తమిళనాడు రాష్ట్రాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. తమిళనాడులో నేడు ప్రారంభించిన ప్రాజెక్టులు రాష్ట్ర ఉజ్వల భవిష్యత్ లో కీలకమైనవనవిగా ఉండగలవని మోదీ అన్నారు.

2. నీటిని అమూల్యమైన జాతి సంపదగా, తరతరాలకు అందించవలసిన నిధిగా భావించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము పిలుపునిచ్చారు.

3. యూథనేషియా లేదా కారుణ్య మరణాన్ని అనుమతిస్తూ దేశ అత్యున్నత న్యాయస్థానం తొలిసారిగా ఉత్తర్వులు జారీ చేసింది.

4. ఛత్తీస్ గఢ్ జగదల్పూర్ లో ఈరోజు 44 మంది మహిళలు సహా 108 మంది మావోయిస్టులు లొంగిపోయారు.

-------------------------------------

**EARLY EVE. PM-THIRUCHIRAPALLI VISIT**

కేరళం పర్యటన అనంతరం తమిళనాడు రాష్ట్రానికి చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సాయంత్రం 5 వేల 650 కోట్ల రూపాయల విలువ గల పలు అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. రెండు అమృత్ భారత ఎక్స్ ప్రెస్ రైళ్లు, రెండు సాధారణ ఎక్స్ ప్రెస్ రైళ్లు, ఒక పాసింజర్ రైలు సహా 5 కొత్త రైలు సేవలను ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. నీలగిరి, ఈరోడ్ జిల్లాల్లో 3 వేల 680 కోట్ల రూపాయల ఖర్చుతో భారత్

పెట్రోలియం కార్పొరేషన్ కు చెందిన సిటి గ్యాస్ డిస్ట్రిబిషన్ నెట్ వర్క్ కు శంకుస్థాపన చేశారు. 1490 కోట్ల రూపాయల వ్యయం చేసిన చెన్నై మనలిలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లూబ్ బ్లెండింగ్ ప్లాంట్ ను జాతికి అంకితం చేశారు. ఈ సంస్థ ఏడాదికి 672 వేల మెట్రిక్ టన్నుల మేర ఉత్పత్తి సామర్థ్యం కలిగినది. ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన కింద రాష్ట్ర వ్యాప్తంగా 370 కిలో మీటర్ల మేర విస్తరించిన 89 గ్రామీణ రహదారులను మోదీ ప్రారంభించారు. 81వ నెంబర్ జాతీయ రహదారి గంగైకొండ చోలపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ బైపాస్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మోదీ నేటి కార్యక్రమాలు తమిళనాడు ఉజ్వల భవిష్యత్ లో ఎంతో కీలకమైనవని కాగలదని వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టులు ఇంధన అనుసంధానాన్ని మెరుగుపరిచేవే కాకుండా తమిళనాడు యువతకు వేలాది ఉపాధి అవకాశాలనను కల్పించేవి అన్నారు. నేడు ప్రారంభించిన ఇంధన రంగ ప్రాజెక్టులు 9 లక్షల కుటుంబాలకు వందలాది వ్యాపార సంస్థలకు పైపుల ద్వారా సహజ వాయువు సరఫరా చేయగల సామర్థ్యం కలిగినవని హర్షం వ్యక్తం చేశారు.

**S/B – PM MODI**

**NSD**

-------------------------

**PM - Keralam Projects**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు కేరళం రాష్ట్రం ఎర్నాకులంలో 11 వేల కోట్ల రూపాయల విలువ గల పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. పెట్రోలియం సంస్థ బీపీసీఎల్ కోచి చమురు శుద్ధి కర్మాగారంలో పాలీప్రొపిలీన్ యూనిట్ కు మోదీ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు కోసం 5500 కోట్ల రూపాయలను కేటాయించగా ఏడాదికి 400 కిలో టన్నుల ఉత్పత్తి జరుగుతుంది. ఇక రహదారి మౌలిక వ్యవస్థల రంగంలో ప్రధానమంత్రి రెండు పెద్ద హైవే ప్రాజెక్టులను ప్రారంభించారు. 2 వేల 650 కోట్ల రూపాయల ఖర్చుతో 66వ నంబరు జాతీయ రహదారి తలపడి - చెంగల సెక్షన్ ఆరు లేన్ల విభజన ఒకటి కాగా, 2140 కోట్ల రూపాయల బడ్జెట్ తో నిర్మించిన వెంగళం నుంచి రమనట్టుకర వెళ్ళే కోళికోడ్ బైపాస్ రహదారి ప్రాజెక్టు 6 లేన్ల విభజన రెండవది. ముంబై కన్యాకుమారి ఆర్థిక కారిడార్ లో భాగమైన తలపడి చెంగల

సెక్షన్ కాసర్ గోడ్, కన్నూర్ జిల్లాలు, మంగళూరు సహా సమీప ప్రాంతాలకు అనుసంధానాన్ని గణనీయంగా పెంచుతుంది. అనంతరం ప్రధానమంత్రి ఎర్నాకులంలో బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగించారు.

**NSD**

**-------------------------**

**EVE. PM KOCHI VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత్ కేరళం పేరిట కొచ్చిలో ఎన్డీఏ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. వాతావరణం, బౌగోళిక, సాంకేతిక అంశాలు సానుకూలంగా ఉన్న కేరళం రాష్ట్రం చక్కని వివాహ వేడుకలకు ఉన్నత స్థాయి సమావేశాలకు వేదిక కాగలదని వ్యాఖ్యానించారు. పర్యాటకం స్వతన, సాంకేతిక రంగాల్లో అనేక కొత్త అవకాశాలు ఉన్నాయన్నారు. ఇక పశ్చిమాసియాలో భారతీయుల భద్రత పై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని భరోసా ఇస్తూ ఇటువంటి విపత్కర పరిస్థుతుల్లో ఆత్మ నిర్భరత ప్రాముఖ్యం మరింత పెరిగిందని అన్నారు. సౌర శక్తితో నడిచే వాహనాలు ఇతర ప్రాజెక్టులు ఇంధన రంగంపై  ఒత్తిడని తగ్గిస్తాయని అన్నారు. కేరళంలోని ఎల్డీఎఫ్, యుడీఫ్ పార్టీలు అవినీతిలో భాగస్వాములుగా, అభివృద్ధి నిరోధక శక్తులుగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వల్ల అభివృద్ధి రెండింతల వేగంతో సాధ్యమవుతుందని నరేంద్ర మోదీ చెప్పారు.

**S/B – PM  MODI**

**NSD**

**-------------------------**

**Rev Prez Jal Shakti**

నీటి పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. 2026 జల మహోత్సవ జాతీయ కార్యక్రమాల్లో భాగంగా మాట్లాడిన ముర్ము నీటిని అమూల్యమైన జాతి సంపదగా, తరతరాలకు నిలువ చేయవలసిన నిధిగా భావించాలని పిలుపునిచ్చారు. నీటి పొదుపు రోజువారి జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు.

**S/B – DROUPADI MURMU**

నీటి పరిరక్షణలో భాగంగా **నల్ జల్ మిత్ర** పథకం కింద గ్రామీణ యువత, స్వయం సహాయక బృందాల మహిళలకు నీటి సరఫరా వ్యవస్థల నిర్వహణలో శిక్షణ నిస్తున్నట్లు వెల్లడించారు.

కార్యక్రమం ద్వారా నీటి సంరక్షణ మాత్రమే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాల కల్పన సైతం జరుగుతోందని చెప్పారు. సుస్థిర నీటి భద్రత సాధించేందుకు బహుముఖ వ్యూహాలు అవసరమని, సమాజంలోని అన్ని వర్గాలను ఇందులో భాగమవ్వాలని అన్నారు. ఈ దిశగా కీలకమైన కృషి జరుగుతోందంటూ  ద్రౌపది ముర్ము సంతృప్తి వ్యక్తం చేశారు. మార్చ్ 8న దేశవ్యాప్తంగా జల్ అర్పణ్ తో ప్రారంభమైన జల్ ఉత్సవ్ ఈ నెల 22 వరకు కొనసాగుతుంది.

**NSD**

-------------------------

**Euthanasia SC**

పాక్షిక యూథనేషియా లేదా కారుణ్య మరణాన్ని అనుమతిస్తూ దేశ అత్యున్నత న్యాయస్థానం తొలిసారిగా ఉత్తర్వులు జారీ చేసింది.12 ఏళ్లకు పైగా కోమాలో ఉన్న 32 ఏళ్ల వ్యక్తికి అందిస్తున్న లైఫ్ సపోర్ట్ వ్యవస్థలను తొలగించవచ్చని చెప్పింది. ఒక వ్యక్తి జీవించేందుకు అవసరమైన వైద్య పరమైన సహాయ నిరాకరణ లేక తొలగింపును పాక్షిక యుటెన్ ఏసియాగా వ్యవహరిస్తారు.  ఈ మొత్తం ప్రక్రియలో వ్యక్తి గౌరవానికి  ఎటువంటి భంగం వాటిల్లకుండా, వారినీ కించపరచకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందుకు అనువైన స్పష్టమైన పద్ధతులు పాటించాలని సుప్రీంకోర్టు బెంచ్ స్పష్టం చేసింది. 2018లో కామన్ కాస్ జడ్జిమెంట్ కింద జారీ అయిన ప్యాసివ్ యుథనేషియా ఉత్తర్వులను 2023 లో సవరించారు.ఈ పద్ధతి గౌరవంగా మరణించగలిగే ప్రాథమిక హక్కును గుర్తిస్తుంది. 2023లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శక సూత్రాలకు అనుసరించి ప్రైమరీ సెకండరీ మెడికల్ బోర్డులు, రోగి స్థితికి సంబంధించి తమ అభిప్రాయాన్ని వెల్లడించిన అనంతరమే యుథనేషియా అమలు కాగలదు.

**NSD**

-------------------------

**Chattisgarh Maoists**

చత్తీస్గడ్ జగదల్పూర్ లో ఈరోజు 108 మంది మావోయిస్టులు లొంగిపోయారు వీరిలో 44 మంది మహిళా మావోయిస్టులు కూడా ఉన్నారు. ఈ మావోయిస్టుల లొంగబాటు లేదా

పట్టివేతకు సంబందించి  మొత్తం మూడు కోట్ల 29 లక్షల రూపాయల రివార్డులను ప్రభుత్వం గతంలో ప్రకటించింది.

**NSD**

**-------------------------**

**Cyber fraud - RS**

సైబర్ నేరాలకు సంబంధించి అందిన 24 లక్షల ఫిర్యాదుల పరిష్కారం ద్వారా ఎనిమిది వేల 600 కోట్ల రూపాయలను కాపాడగలిగామని ప్రభుత్వం తెలియజేసింది. రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు అంతర్గత వ్యవహారాల సహాయ మంత్రి బి సంజయ్ కుమార్ సమాధానమిస్తూ యాజమాన్య సమాచార వ్యవస్థగా ఏర్పాటైన సమన్వయ వేదిక కార్యకలాపాలు ప్రారంభించిందని దాంతో 21 వేల నిందితుల అరెస్టు సాధ్యమైందని, లక్ష 49 వేల సైబర్ పరిశోధన సహాయ అభ్యర్థనల కేసుల్లో సహాయం అందించడం జరిగిందని సంజయ్ కుమార్ చెప్పారు.

**NSD**

**-------------------------**

**Rajyasabha -Gerd**

దేశంలో పరిశోధన అభివృద్ధి రంగాలకు కేటాయిస్తున్న సొమ్ము గత దశాబ్ద కాలంలో రెండింతల మేర పెరిగినట్లు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్ తెలియజేశారు. రాజ్యసభలో అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ గత ఐదేళ్లలో ఐఐటీలు వంటి అత్యున్నత స్థాయి సాంకేతిక విద్యా సంస్థల్లో విద్య పరిశోధన సృజనాత్మక అవసరాల నిమిత్తంప్రభుత్వం 99494.24 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని వెల్లడించారు.

**NSD**

**-------------------------**

**LS Early warning**

భారత వాతావరణ శాఖ ఐఎండి రోజుకు నాలుగు సార్లు  భారీ వర్షాలు, తుఫాను  సంబంధిత హెచ్చరికలను జిల్లాల వారీగా జారీ చేస్తుందని కేంద్ర భూ విజ్ఞాన శాఖ మంత్రి డాక్టర్ జితేందర్ సింగ్ వెల్లడించారు. లోక్సభలో అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిస్తూ ఈ ముందస్తు హెచ్చరికలు వల్ల తీవ్ర వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటున్న జిల్లాల్లో తగిన

సన్నద్ధత, నివారణ చర్యలు సాధ్యపడతాయని చెప్పారు. సమాచారాన్ని మొబైల్ యాప్ లు, వెబ్సైట్లు, వాట్సాప్ తదితర సామాజిక మాధ్యమాల ద్వారా ప్రత్యేక హెచ్చరికల విధానాలని అనుసరించి ఐఎండి అందిస్తుందని జితేంద్ర సింగ్ స్పష్టం చేశారు.

**NSD**

**------------------------**

**GAURAV:: KAMINI** **EP-I**
**11.03.2026**
**EVE. PM KOCHI VISIT**

Prime Minister Narendra Modi was addressed the NDA meet titled Vikasit Keralam with Modi at Kochi, Keralam.
He said, Keralam is having many advantages including geography, climate and technology and it should became number one wedding destination and conference destonation. The Prime Minister said, new opportunities will be given in the sectors of tourism, talent and technology. Prime Minister also assured that the safely of Indians in West Asia will be protected. He said, the crisis also shows us the importance of Atma Nirbharata. He said, the solar projects and electric vehicles helps to reduce dependency on others in energy sector. Prime Minister alleged that LDF and UDF are partners in corruption even though their names are different and both are partners in obstrecting development. Referring that Kerala will be called Keralam now onwards, the Prime Minister expressed happiness in taking this important decission. He pointed out that people of Trissur, Thiruvananthapuram and many panchayats gave confidence in NDA and the same is expected across Keralam. Double engine government will provide double development, Prime Minister added.

**Smithy M**

**Palluruthy/Kochi/MAIL/1525 HRS**

**GAURAV** **EP-I**
**11.03.2026**

**EARLY EVE. PM-THIRUCHIRAPALLI VISIT**